# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

శుక్రవారం | 19 జూలై 2024 | పేజీలు 8


కుడికుంట చెరువులో అక్రమ నిర్మాణం..అప్పుడు ఇలా..




# చెరువుల ఆక్రమణలో..!
# అధికారులే సూత్రధారులా..?

## కుడికుంట చెరువులో బిల్డర్ "అల్లు రామనర్సయ్య" అక్రమ నిర్మాణం..

మాధవ్ పత్తి..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 18:

చెరువులు, గొలుసుకట్టు కాలువలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలో సంబంధిత అధికారులే సూత్రదారులుగా వ్యవహరిస్తున్నారని స్పష్టమవుతుంది.. స్థానిక కౌన్సిలర్ ఫిర్యాదును కూడా పట్టించుకోకుండా..! ఓ ప్రజాప్రతినిధి సిఫార్సులకే ప్రాధాన్యత ఇస్తూ, వక్రమార్గంలో చెరువులోనే మున్సిపల్ అనుమతులు మంజూరు చేశారు.. సదరు అక్రమ కట్టడంపై స్థానిక బీజేపీ నేత శ్రీనివాస్ యాదవ్ ఫిర్యాదు చేయగా..! చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌తో పాటు నాలాను కబ్జాచేసి అక్రమ నిర్మాణం చేపడుతున్నారని రెవెన్యూ, ఇరిగేషన్ సర్వేలో తేలిందని..! వెంటనే నిర్మాణ అనుమతులు రద్దు చేయాల్సిందిగా..! 2023 మే 26న (Lr.No.B/30/2023) అప్పటి తహశీల్దార్ పద్మప్రియ దుండిగల్ మున్సిపల్ కమిషనర్‌కి లేఖ రాశారు.. ఓవైపు ప్రజాప్రతినిధి సిఫార్సులు, మరోవైపు చెరువు కబ్జా..! ఏం చేయాలో తెలియక, ఆరు నెలల తర్వాత ఎట్టకేలకు 2023 నవంబర్ 3న "జీ+2" అంతస్తుల దశలో మున్సిపల్ అనుమతులు రద్దు చేశారు.. అయినప్పటికీ "జీ౦4" ఎలా నిర్మించారో సంబంధిత ఉన్నతాధికారులే తేల్చాలి..! 2023 డిసెంబర్ 12,13 తేదీల్లో చర్యలకు వెళ్ళిన అధికారులు వెనుదిరిగి రావడానికి కారణం..? బిల్డర్ కోర్టు ఆర్డర్ తెచ్చుకునేందుకు అవకాశం కల్పించారా..? 20 రోజులు సమయంలో 2024 జనవరి 2న అల్లు రామనర్సయ్య హైకోర్టు నుండి స్టేటస్‌కో తెచ్చుకుని.. అదే హైకోర్టును ధిక్కరించి, ఫిబ్రవరి నెలలో యధావిధిగా నిర్మాణ పనులు చేపట్టారు..! పెన్ పవర్ దినపత్రికలో వరుస కథనాలు ప్రచురించినా "దున్నపోతు మీద వర్షం పడిన" చందంగా సంబంధిత అధికారులు వ్యవహరించడం..! నేటికీ చర్యలు లేకపోగా..! హైకోర్టులో కౌంటర్ దాఖలు చేయకుండా చెరువులు, ప్రభుత్వ భూముల కబ్జాలకు..! రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులే సూత్రధారిగా వ్యవహరిస్తున్నారని సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి..!







-2లో

హైకోర్టు స్టేటస్‌కో ఉన్నప్పటికీ అధికారుల సహకారంతో ఇలా పనులు..

- దుండిగల్ మండలం దొమ్మర పోచంపల్లి కుడికుంట లేక్ఐడి నెం.2834 చెరువులో అపార్ట్‌మెంట్..
- బిల్డర్ అల్లు రామనర్సయ్య తన పలుకుబడితో..! చర్యలు తీసుకోకుండా అధికారులను మేనేజ్..?
- హైకోర్టు ఆదేశాలను కూడా ధిక్కరిస్తూ..! బిల్డర్‌కు వత్తాసు పలుకుతున్న అధికారులు..
- 2023 డిసెంబర్ 12,13 తేదీల్లో చర్యలు నిలిపివేసి నాటి తహశీల్దార్ సుచరిత సహకారం..!
- ప్రస్తుత తహశీల్దార్ మతీన్,నేటికీ కౌంటర్ దాఖలు చేయకుండా బిల్డర్‌కు సహకారం..
- ఇరిగేషన్ డీఈఈ, ఏఈఈ విధులు ఎవరిని ఉద్ధరించడానికో అంటూ స్థానికుల ఆగ్రహం..
- నిర్మాణంపై స్టేటస్‌కో ఉన్నప్పటికీ..! రెండు అంతస్తుల్లో యధేచ్ఛగా పనులు..!
- అర్థం లేని సాకులతో దుండిగల్ రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు చర్యలకు కాలయాపన..
- కనీసం "హైడ్రా" ఆపరేషన్‌లో అయినా..! చర్యలు ఉంటాయా అనేది సందేహమే..!

## రైతుల సంబురాలు వీడియో సమావేశంలో..!
# వీక్షించిన సీఎం రేవంత్‌రెడ్డి..

### శామీర్‌పేట్ అలియాబాదు గ్రామం మార్కెట్ కమిటీలో రైతు వేదిక నుండి కలెక్టర్ గౌతమ్..



షామీర్‌పేట్ అలియాబాద్ మార్కెట్ కమిటీ ఆవరణలో కలెక్టర్ గౌతమ్ మొక్కలు నాటిన దృశ్యం..

- రైతు రుణమాఫీ అనేది రైతులకు పండగ లాంటిదని కలెక్టర్ ప్రశంసించారు..
- రైతులకు రుణ భారాన్ని తగ్గించడానికి ప్రభుత్వం గొప్పనిర్ణయం తీసుకుందన్న కలెక్టర్ గౌతమ్..
- మార్కెట్ కమిటీ ఆవరణలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ గౌతమ్..

-4లో

## రైతు రుణమాఫీపై బ్యాకర్‌లతో..! కలెక్టర్ గౌతమ్ సమీక్ష..

### ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులైన రైతులకు రుణమాఫీ పథకం అందజేయాలి..

- 2018 డిసెంబర్ 12 తేదీ నుండి 2023 డిసెంబర్ 9 నాటికి బకాయిలకు ఈ పథకం వర్తిస్తుంది..
- రైతు రుణమాఫీ పథకంపై రైతులకు సందేహాలు నివృత్తి చేసేందుకు గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు..
- జిల్లాలో మొదటి విడతలో 2,667 రైతులకు రూ. 12.53 కోట్లు రుణమాఫీ అందజేసినట్టు వెల్లడి..
- పథకం అమలు కోసం ప్రతి బ్యాంకులో ఒక ప్రత్యేక నోడల్ అధికారితో రైతులకు సందేహాలు నివృత్తి..

-3లో



మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..

# చెరువుల ఆక్రమణలో..! అధికారులే సూత్రధారులా..?














పెన్ పవర్
తెలంగాణ రౌండప్
తప్పు చేశారు.. చతికిల పడ్డారు


పెన్ పవర్
తెలంగాణ రౌండప్
ఆర్డీవో ఆదేశాలు..!


పెన్ పవర్
తెలంగాణ రౌండప్
పలుకుబడితో..! చెరువులు కబ్జా..!



















**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెరువులు, ప్రభుత్వ భూముల కబ్జాలపై.. "ఆపరేషన్-హైడ్రా" కమిషనర్‌గా "రంగనాథ్ ఐపీఎస్" నియామకం సమంజసమే..! కానీ చెరువుల కబ్జాలకి కారణమైన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను గుర్తించి సస్పెండ్ చేయాలని స్థానికులు కోరుతున్నారు..చెరువులు, భూ కబ్జాలను అరికట్టడంలో "హైడ్రా" సఫలమవుతుందా.. విఫలమవుతుందా.. వేచి చూడాలి.. మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, ప్రభుత్వ భూములు కాపాడాలని ఓవైపు సమీక్షలు నిర్వహిస్తుంటే..! దుండిగల్ తహశీల్దార్ కౌంటర్ దాఖలు చేయకుండా.. సైలెంట్‌గా ఉండటం రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు అప్రదిష్ట పాలవుతుంది..**

- మొదటి పేజి తరువాయి

దుండిగల్ గండిమైసమ్మ మండలంలో చెరువులు, ప్రభుత్వ భూముల ఆక్రమణలకు సంబంధిత రెవెన్యూ అధికారులే కారణమ వుతు న్నారు.. రెవెన్యూ, ఇరిగేషన్ అధికా రుల సహకారం తో, చెరువు నాలాతో పాటు, చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లో యధేచ్ఛగా అక్రమ నిర్మాణం చేపడుతున్నట్లు సంబంధిత అధికారులు సర్వేలో తేల్చిందే..! అయినప్పటికీ సదరు అక్రమ నిర్మాణ దారులకు..! ఒక్కో తహశీల్దార్ ఏమేరకు సహకరిస్తున్నారో జిల్లా కలెక్టర్ గమనించాలి.. వివరాల్లోకి వెళ్ళితే.. మేడ్చల్ జిల్లా దొమ్మర పోచంపల్లి గ్రామ పరిధిలోని కుడికుంట లేక్ఐడి నెం.2834 చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్‌లో బిల్డర్ "అల్లు రామనర్సయ్య " 800 గజాలకు..! వక్రమార్గంలో సిఫార్సులతో అనుమతులు తీసుకుని అపార్ట్‌మెంట్ నిర్మాణం చేపట్టారు.. బిల్డర్‌లు ఇలాంటి వ్యవహారాల్లో సంబంధిత అధికారులను ముందస్తుగా ప్రసన్నం చేసుకోవడం..! అంతా సక్రమంగా జరిగితే..! చెరువులో అక్రమ నిర్మాణాలు పూర్తిచేసి..! అమాయకులకు కట్టబెట్టడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం.. ఉదాహరణకు బౌరంపేట్ "త్రిపుర ల్యాండ్‌మార్క్"లో కట్టుకాలువపై 12 డూప్లెక్స్‌లు ఉన్నట్లు సర్వేలో తేల్చారు..! సైలెంట్‌గా వ్యవహరిస్తున్నారు..




## కౌంటర్ దాఖలుకు రెవెన్యూ, ఇరిగేషన్ కాలయాపన.! ముడుపులే కారణమా..?

డి.పోచంపల్లి గ్రామ పరిధిలోని కుడికుంట లేక్ఐడి నెం.2834 చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్ అండ్ నాలా ఆక్రమణతో..! సర్వే నెం.249 లో అల్లు రామనర్సయ్య అక్రమంగా అపార్ట్‌మెంట్ నిర్మాణంలో అధికారుల లాలూచికి నిదర్శనం.. డబ్బులు కురిపించే బిల్డర్‌లకు యంత్రాంగం ఎల్లప్పుడూ దాసోహం అంటూ మరోసారి నిరూపించారు సంబంధిత అధికారులు.. తప్పుడు నిర్మాణంగా గుర్తించిన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు చర్యలకు వెనుకడుగు వేయడం పలు అనుమానాలకు తావిస్తోంది.. చెరువు కబ్జాపై ప్రశ్నిస్తే తహశీల్దార్, ఆర్ఐ పిట్ట కథలు వినిపిస్తున్నారు.. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్‌ను పార్టీ చేస్తూ.. హైకోర్టును ఆశ్రయించిన బిల్డర్ అల్లు రామనర్సయ్య 2024 జనవరి 2న హైకోర్టు స్టేటస్‌కో ఇచ్చింది.. ఫిబ్రవరి లోనే మున్సిపల్ కమిషనర్ కౌంటర్ దాఖలు చేసినప్పటికీ.. "రెవెన్యూ, నీటిపారుదల శాఖలు" నేటికీ కౌంటర్ దాఖలు చేయలేదు.. పైగా స్టేటస్‌కోను ధిక్కరించి బిల్డర్ అల్లు రామనర్సయ్య యధేచ్ఛగా అక్రమ నిర్మాణంలో పనులు చేస్తున్నారని..! " పెన్ పవర్" దినపత్రికలో పలుమార్లు వార్తను ప్రచురించి రెవెన్యూ, ఇరిగేషన్ దృష్టికి తీసుకెళ్ళినా చర్యలు శూన్యం.. కౌంటర్ దాఖలుపై అధికారులు కామ్‌గా ఉండిపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు చెరువు కబ్జాకు సహకరిస్తున్నట్టా..? లేకపోతే హైకోర్టు ఉత్తర్వులు ధిక్కరిస్తున్నట్టా..? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు..



# రైతు రుణమాఫీపై బ్యాకర్‌లతో..! కలెక్టర్ గౌతమ్ సమీక్ష..

## ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులైన రైతులకు రుణమాఫీ పథకం అందజేయాలి..



మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..

- 2018 డిసెంబర్ 12 తేదీ నుండి 2023 డిసెంబర్ 9 నాటికి బకాయిలకు ఈ పథకం వర్తిస్తుంది..
- రైతు రుణమాఫీ పథకంపై రైతులకు సందేహాలు నివృత్తి చేసేందుకు గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు..
- జిల్లాలో మొదటి విడతలో 2,667 రైతులకు రూ. 12.53 కోట్లు రుణమాఫీ అందజేసినట్టు వెల్లడి..
- పథకం అమలు కోసం ప్రతి బ్యాంకులో ఒక ప్రత్యేక నోడల్ అధికారితో రైతులకు సందేహాలు నివృత్తి..



బ్యాంకర్‌లు, సంబంధిత వ్యవసాయ అధికారులతో కలెక్టర్ సమీక్ష..



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 18:** ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా..! అర్హులైన రైతులకు రుణమాఫీ పథకం అందేలా పకడ్బందీగా బ్యాంకులు,సహకార సొసైటీ బ్యాంక్ అధికారులు చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. గురువారం కలెక్టరేట్‌లోని

విసి మీటింగ్ హాల్ నుండి వ్యవసాయ, బ్యాంక్ అధికారులు, డిసిసి బ్యాంక్ అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల బ్యాంక్ అధికారులతో కలసి రైతు రుణమాఫీ పథకం కార్యక్రమంపై కలెక్టర్ గౌతమ్ సమీక్షా సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..! జిల్లాలో 2018 డిసెంబర్ 12 తేదీ నుండి 2023 డిసెంబర్ 9 నాటికి బకాయిలు ఉన్న పంట రుణాలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు.. జిల్లాలో మొదటి విడతలో 2,667 మంది రైతు కుటుంబాలకు రూ. 12.53 కోట్లు రుణమాఫీ పథకం అందజేయడం జరిగిందన్నారు. క్రాప్ట్ లోన్‌కు అర్హులైన వారికి మొదటి విడతలో లక్ష రూపాయలు రైతు ఖాతాలో రెన్యువల్ చేయాలని కలెక్టర్ అన్నారు.. రెండవ విడత రూ.1.50 లక్షల వరకు, మూడో విడత రూ.2 లక్షల వరకు దశలవారీగా రుణమాఫీ కార్యక్రమం జరుగుతుందన్నారు..

### రైతుల సందేహాలు నివృత్తికి.. ప్రతి బ్యాంకులో నోడల్ అధికారి..

రైతు రుణమాఫీ పథకంపై రైతులకు సందేహాలు ఏమైనా ఉంటే నివృత్తి చేసేందుకు..! జిల్లాలో వ్యవసాయ శాఖ కార్యాలయంలో ( గ్రీవెన్స్ సెల్) ఏర్పాటు చేసి రైతులకు సంబంధిత అధికారులు నివృత్తి చేయాలన్నారు.. వ్యవసాయ అధికారులు బ్యాంక్ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. మొదటి విడతలో రెన్యువల్ కాని వారు రెండవ, మూడవ విడతలలో రెన్యువల్ చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం అమలు కోసం ప్రతి బ్యాంకులో ఒక ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.. క్రాప్ట్ లోన్ రెన్యువల్ విషయంలో ఎలాంటి పొరపాటు లేకుండా చూడాలని బ్యాంక్ అధికారులకు ఆదేశించారు. బ్యాంకు నోడల్ అధికారులు సంబంధిత బ్యాంకు యొక్క పంట రుణాల డేటాను డిజిటల్ సంతకం చేయాలన్నారు. రుణమాఫీ కోసం వచ్చే రైతులకు పూర్తిగా సహకరిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవగాహన కల్పించాలన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రేఖ మేరీ, ఎల్‌డిఎం శ్రీనివాసులు, బ్యాంక్ మేనేజర్‌లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు..



కీసర రైతు వేదికలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్..



రైతుల సంబరాలను లైవ్‌లో వీక్షిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

రైతు రుణమాఫీ-2024 నిధుల విడుదల కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో సంబురాలను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, రైతులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ వీక్షించారు.. కీసర మండలం, మార్కెట్ కమిటీలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు రుణమాఫి సంబరాల కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి పాల్గొన్నారు.. రైతు కుటుంబాల ఇంట, రుణమాఫితో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెలుగులు నింపారని విజయేందర్ రెడ్డి కొనియాడారు.. రైతుల సందేహాలు నివృత్తి చేసేందుకు..! ప్రతి బ్యాంకులో ఒక నోడల్ అధికారిని నియమించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.. ముందూ వెనకా అందరికి రుణమాఫి అవుతుందని ఆయన రైతులకు భరోసా ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారులు,బ్యాంక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

పెన్ పవర్ న్యూస్,మేడ్చల్ జిల్లా,జూలై 18:

# రైతుల సంబురాలు వీడియో సమావేశంలో..! వీక్షించిన సీఎం రేవంత్‌రెడ్డి..

## శామీర్‌పేట్ అలియాబాదు గ్రామం మార్కెట్ కమిటీలో రైతు వేదిక నుండి కలెక్టర్ గౌతమ్..





షామీర్‌పేట్ అలియాబాద్ మార్కెట్ కమిటీ ఆవరణలో  కలెక్టర్ గౌతమ్ మొక్కలు నాటిన దృశ్యం..



షామీర్‌పేట్ అలియాబాద్‌లో రైతు సంబరాల వేదికలో కలెక్టర్ గౌతమ్..

- రైతు రుణమాఫీ అనేది రైతులకు పండగ లాంటిదని కలెక్టర్ ప్రశంసించారు..
- రైతులకు రుణ భారాన్ని  తగ్గించడానికి ప్రభుత్వం గొప్పనిర్ణయం తీసుకుందన్న కలెక్టర్ గౌతమ్..
- మార్కెట్ కమిటీ ఆవరణలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ గౌతమ్..



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీడియో సమీక్షను వీక్షిస్తున్న కలెక్టర్, రైతులు..



రైతుల సంబరాల్లో, సీఎం రేవంత్‌రెడ్డి .. కలెక్టర్ గౌతమ్ వీక్షిస్తున్న దృశ్యం..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 18:** రైతులకు రుణమాఫి నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రైతు కుటుంబాలు సంబురాలు నిర్వహించుకున్నారు.. ఈ సంబురాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా లైవ్‌లో వీక్షించారు.. మేడ్చల్ జిల్లాలో 2024 రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమం సందర్భంగా..! రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో సంబురాలు జరుపుకున్నారు.. శామీర్‌పేట మండలం, అలియాబాదు గ్రామంలోని మార్కెట్ కమిటీలో రైతు వేదిక నుండి కలెక్టర్ గౌతమ్ ప్రత్యక్షంగా పాల్గొన్నారు.. అనంతరం కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆలియాబాదు రైతులందరికీ నమస్కారం తెలియజేసిన కలెక్టర్..! రైతు రుణమాఫీ అనేది రైతులకు పండగ లాంటిదని ,రైతులకు రుణ భారాన్ని తగ్గించడానికి ప్రభుత్వం గొప్పనిర్ణయం తీసుకుందని అన్నారు. మొదటి విడతలో రూ.1 లక్ష రుణమాఫీ రైతు ఖాతాలో జమ అవుతుందని అన్నారు. మీ రుణం జీరో అవుతుందనీ అన్నారు.. రైతులు రుణమాఫీ కాలేదని అధైర్య పడవద్దని, రెండో విడత, మూడో విడతలో రుణమాఫీ జరుగుతుందన్నారు. వర్షాలు కురుస్తున్నందున వ్యవసాయం చేసే రైతులు రుణాల కోసం రెన్యువల్ చేసుకోవాలన్నారు. రైతులకు ఏమన్నా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవడానికి జిల్లా, మండల వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉంటారన్నారు.. అనంతరం వన మహోత్సవంలో భాగంగా శామీర్‌పేట మండలం, అలియాబాద్‌లోని మార్కెట్ కమిటీ ఆవరణలో జిల్లా కలెక్టర్ గౌతమ్ మొక్కను నాటి నీరు పోశారు..

ఈ కార్యక్రమంలో షామీర్‌పేట్ మండల ప్రత్యేక అధికారి సైదులు, జిల్లా వ్యవసాయ అధికారి రేఖ మేరీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# వరంగల్ లో 5 లక్షల మందితో సభ :సీఎం రేవంత్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీ మాటిస్తే అది శిలాశాసనమన్నారు సీఎం రేవంత్ రెడ్డి. రైతురుణమాఫీ సందర్భంగా వరంగల్ లో కృతజ్ఞత సభ నిర్వహిస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. వరంగల్ సభకు రాహుల్ గాంధీని ఆహ్వానిస్తామని చెప్పారు. సభను విజయవంతం చేయాలని రైతులను కోరారు రేవంత్

### సీఎం రేవంత్ కామెంట్స్

- ♦ జూలై 20న  ఢిల్లీ వెళ్తా.. రాహుల్ గాంధీని కలుస్తా
- ♦ వరంగల్ లో నెలాఖరులోగా 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ
- ♦ సభకు రాహుల్ ను ఆహ్వానిస్తాం
- ♦ దేశానికే ఆదర్శంగా నిలబడే  అవకాశం వచ్చింది.
- ♦ పార్టీకి నష్టం వచ్చినా  సోనియా ఆనాడు మాట ఇచ్చారు
- ♦ 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలను  ఆకాంక్షను నెరవేర్చారు
- ♦ గత ప్రభుత్వం రైతులను నిండా ముంచింది



- ♦ రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి తెచ్చారు
- ♦ గత ప్రభుత్వం తొలి ఐదేళ్లలో రూ.12 వేల కోట్లు చెల్లించారు
- ♦ గత ప్రభుత్వం రుణమాఫీ పథకం సరిగా అమలు చేయలేదు
- ♦ కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనం అని మరోసారి నిరూపించింది
- ♦ ఎన్ని ఇబ్బందులు వచ్చినా.. సవాళ్లు ఎదురైనా రుణమాఫీ చేస్తున్నాం
- ♦ రైతుల రుణమాఫీ చేసినాం
- ♦ 6098 కోట్లు రైతుల ఖాతాల్లో ఇవాళ జమ చేశాం
- ♦ డిసెంబర్ 9,2023కు కటాఫ్ పెట్టుకున్నాం
- ♦ రుణమాఫీకి పాస్ పుస్తకం మాత్రమే ప్రమాణికం..రేషన్ కార్డు, ఇతర కార్డులు కాదు
- ♦ నా 16 ఏండ్ల రాజకీయ జీవితంలో  మరిచిపోని రోజు
- ♦ ఆగస్టు 15 లోపు 2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తాం
- ♦ కాంగ్రెస్ మాటి ఇస్తే ..మడమ తిప్పదు
- ♦ సోనియా గాంధీ  మటిస్తే నిలబెట్టుకుంటారు
- ♦ కేసీఆర్ రాష్ట్రానికి ఇచ్చింది 7లక్షల కోట్ల అప్పు
- ♦ దేశానికి తెలంగాణ రాష్ట్రం మోడల్
- ♦ కొంతమంది రుణమాఫీపై అసత్యాలు,అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు
- ♦ మేం ఎవర్నీ రాజీనామా చేయమని అడగం.. కాంగ్రెస్ మాట ఇస్తే తప్పదన్న విషయం తెలుసుకోవాలి.
- ♦ తుమ్మిడి హెట్టి దగ్గర ప్రాజెక్టు కట్టి ఆదిలాబాద్ కు నీళ్లిస్తాం

# రైతు రుణమాఫీకి ప్రాతిపదిక రేషన్ కార్డు కాదు... దొంగమాటలు నమ్మకండి: స్పష్టతనిచ్చిన రేవంత్ రెడ్డి

**రుణమాఫీకి పాస్ బుక్ మాత్రమే ప్రాతిపదిక అన్న ముఖ్యమంత్రి**

**సాంకేతిక లోపం వస్తే బ్యాంకు అధికారులు సహకరిస్తారని వెల్లడి**

**కాంగ్రెస్ మాట ఇస్తే శిలాశాసనమని మరోసారి రుజువైందన్న సీఎం**



హైదరాబాద్ పెన్ పవర్: రైతు రుణమాఫీకి రేషన్ కార్డు ప్రాతిపదిక కాదని... పాస్ బుక్ మాత్రమే ప్రాతిపదిక అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు రూ.1 లక్ష వరకు రుణమాఫీ నేపథ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... కొంతమంది రైతు రుణమాఫీకి రేషన్ కార్డు ప్రాతిపదిక అని అసత్యాలు, అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. కానీ రుణమాఫీకి పాస్ బుక్ మాత్రమే కొలబద్ద అన్నారు. కొంతమంది చెబుతున్న దొంగమాటలు నమ్మవద్దన్నారు. రుణమాఫీ కావాలంటే భూమి ఉండాలి... పాస్ బుక్ ఉండాలి... రుణం తెచ్చుకొని ఉండాలని వ్యాఖ్యానించారు. రుణమాఫీకి సంబంధించి ఏదైనా సాంకేతిక లోపం వస్తే బ్యాంకు అధికారుల వద్దకు వెళ్లాలని సూచించారు. వారు కూడా సహకరిస్తారన్నారు. కాంగ్రెస్ మాట ఇస్తే అది శిలాశాసనని మరోసారి రుజువైందన్నారు. రైతు డిక్లరేషన్‌లో చెప్పినట్లుగా రుణమాఫీ అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా... ఎన్ని సవాళ్లు ఎదురైనా రుణమాఫీని అమలు చేస్తున్నామన్నారు. నాడు తెలంగాణ ఇచ్చి సోనియా గాంధీ నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చారన్నారు. ఇప్పుడు మన ప్రభుత్వం రుణమాఫీ అమలును నెరవేర్చిందన్నారు.

బీఆర్ఎస్ 2014లో రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిందని, 2018లోనూ అదే హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, కానీ అమలు చేయలేదని విమర్శించారు. కానీ మనం ఎనిమిది నెలల్లో మాటను నిలబెట్టుకున్నామన్నారు. తద్వారా ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నామన్నారు. తన జీవితంలో ఇది మరుపురాని రోజు అన్నారు. రైతును రాజును చేయడమే తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు. రైతులు తలెత్తుకునేలా ఈ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. వరంగల్ సభలో ఇచ్చిన డిక్లరేషన్ మేరకు రైతు రుణాలను మాఫీ చేస్తున్నట్లు చెప్పారు. ఇది తొలి విడత మాఫీ మాత్రమేనని, ఆగస్ట్‌లోగా రూ.2 లక్షల వరకు రుణాలు ఉన్న అన్నీ మాఫీ చేస్తామన్నారు. తాను ఢిల్లీకి వెళ్లి, ఈ నెలాఖరులో వరంగల్‌లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. ఏ వరంగల్ గడ్డ మీద రుణమాఫీ మాట ఇచ్చామో... ఆ మాట నిలబెట్టుకున్న సందర్భంగా రాహుల్ గాంధీని పిలిచి సభ ఏర్పాటు చేసి సంబరాలు చేసుకుందామన్నారు.

# గుడ్ న్యూస్: లక్ష రుణమాఫీ.. రైతుల ఖాతాల్లోకి రూ. 6 వేల 98 కోట్లు




హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణలో రైతుల అకౌంట్లల్లో లక్ష రూపాయల రుణమాఫీ నిదులు జమ అయ్యాయి. సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించారు. తొలి విడుతలో రూ. లక్ష వరకు రుణమాఫీ చేస్తోంది ప్రభుత్వం. ఈ మేరకు ఇవాళ 11 లక్షల 50 వేల మంది రైతుల ఖాతాల్లోకి.. 7 వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమచేస్తోంది సర్కార్. మూడు విడతల్లో కలిపి రుణమాఫీ కోసం 31 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో వేస్తామని వివరించారు సీఎం రేవంత్ రెడ్డి.

లక్షన్నరలోపు రుణాలు ఉన్నవాళ్లకు రెండో విడతలో భాగంగా జూలై ఆఖరి లోగా మాఫీ చేస్తామని చెప్పింది రేవంత్ సర్కార్. ఇక 2 లక్షల వరకు అప్పు ఉన్నవాళ్లకు మూడో విడతలో భాగంగా ఆగస్టు 15 లోపు మాఫీ చేస్తామని ప్రకటించారు సీఎం. దీంతో రుణమాఫీ ప్రక్రియను ముగిస్తామని వెల్లడించారు. పంద్రాగస్టులోపు రైతులకు మూడు విడతలుగా పంట రుణాలను మాఫీ చేయనున్నట్లు ప్రకటించారు సీఎం రేవంత్ రెడ్డి.

రుణమాఫీ అయిన రైతులతో రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు సీఎం రేవంత్ రెడ్డి. రైతు రుణమాఫీ చేసిన ఆనందాన్ని వారితో పంచుకున్నారు. అకౌంట్లలో రుణమాఫీ డబ్బులు పడుతుండటంతో రైతులు, రైతు సంఘాల నేతలు సంబురాలు చేసుకుంటున్నారు. పొలాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఫొటోలకు పాలాభిషేకాలు చేస్తున్నారు. గ్రామ కూడళ్లలో స్వీట్లు పంచుకుంటున్నారు.

ఇక రాష్ట్రంలో మూడు రోజుల పాటు రుణమాఫీ సంబురాలు నిర్వహిస్తోంది ప్రభుత్వం. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలు రైతులతో కలిసి సంబురాల్లో పాల్గొంటారు. రాష్ట్రంలోని ప్రతి రైతును రుణ విముక్తి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు సీఎం రేవంత్ రెడ్డి. తెలంగాణ రైతుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికే రుణమాఫీ నిర్ణయమన్నారు.

# రైతు రుణమాఫీ: రైతును రాజును చేయడం కాంగ్రెస్ కే సాధ్యం: బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

**హైదరాబాద్ పెన్ పవర్:**మంచిర్యాల జిల్లా తాండూరు మండలం బెల్లంపల్లి మండలం ఐబీలోని రైతు వేదికలో జరిగిన రైతు రుణమాఫీ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పాల్గొన్నారు. రైతులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం టపాకాయలు కాల్చి కాంగ్రెస్ కార్యకర్తలతో సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఒకేసారి రుణమాఫీ దాఖలాలు ఇప్పటివరకు లేవని రాష్ట్ర ప్రభుత్వం ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేయడంతో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారు. రైతులకు అండగా ఉంటూ వ్యవసాయాన్ని పండుగగా చూడలన్నది కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాహుల్ గాంధీ వరంగల్ లో రైతు డిక్లరేషన్ లో తెలిపినట్లు గానే రైతు రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. దేశంలోనే మొదటిసారిగా 31 వేల కోట్ల తో రైతులకు రుణమాఫీ





చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే నని కొనియాడారు. రైతును రాజు చేయడం కాంగ్రెసుతోనే సాధ్యం అన్నారు. మానకొండూరులో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపు నుంచి పోటీ చేసిన వెలిచాల రాజేంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు భారీ బైక్ ర్యాలీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ ప్రకటించడంతో రైతుల హర్షం వ్యక్తం చేశారు. పెర్కిట్ నుండి మామిడిపల్లి చౌరస్తా మీదుగా ఆర్మూర్ పట్టణం లోని ర్యాలీగా రైతు వేదికకు రైతులు తరలివచ్చారు.మోర్తాడ్ లో ముఖ్యమంత్రి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ముత్యాల సునీల్ రెడ్డి పాల్గొన్నారు. హనుమకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో సీఎం రేవంత్ రెడ్డి , రాహుల్ గాంధీ చిత్రపటాలకు టీపీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, కాంగ్రెస్ నేత మార్క్ విజయ్ కుమార్ పాలాభిషేకంచేశారు. కొమురం భీం జిల్లా చింతలమానేపల్లి మండలం బాలాజీ అనుకోడా గ్రామంలోని రైతు వేదికలో రైతు రుణ మాఫీ సంబరాల్లో సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు,రైతులు అదికారులు పాల్గొన్నారు.

# రైతు రుణ మాఫీ: దేశానికే తెలంగాణ రోల్ మోడల్ : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్







**హైదరాబాద్ పెన్ పవర్:**రైతు రుణ మాఫీని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. ఈ కార్యక్రమంలో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ప్రభుత్వ నిధులును రైతు రుణాలకే వాడాలని బ్యాంకర్లకు స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం జైపూర్ మండలం టేకుమట్ల రైతు వేదిక లో రుణమాఫీ వేడుకల్లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని రైతులతో ఎంపీ వంశీకృష్ణ వీక్షించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిజామాబాద్ లో రైతులకి రుణమాఫీ సంబరాల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ట్రాక్టర్ నడుపుతూ రైతు వేదికవద్దకు చేరుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ కార్యక్రమాన్ని అమలు చేసిందన్నారు. దేశానికే తెలంగాణ ఒక రోల్ మోడల్ కాబోతుందన్నారు. ధనిక రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ 7 లక్షల కోట్ల అప్పులు చేసిందన్నారు. కష్టకాలంలో ఉండి కూడా సీఎం రేవంత్ రైతు రుణమాఫీ చేయడానికి పైసా పైసా కూడబెట్టుతూ దుబారా ఖర్చులు తగ్గిస్తూ రైతులకు రుణమాఫీ చేసి తీరుతున్నామన్నారు. హుజురాబాద్ లో నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు తోపాటు కార్యకర్తలు, రైతులు బైక్ ర్యాలీ చేసి రైతు వేదిక వద్దకు చేరుకున్నారు.

ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రం లో రైతుల రుణమాఫీ సంబరాలు జరిగాయి. నేరడిగొండ రైతు వేదికలో జరిగిన సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో రైతులు పాల్గొన్నారు. రుణమాఫీ కావడంతో సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు , నాయకులు పాలాభిషేకం చేశారు. కొమురం భీం జిల్లా చింతలమానేపల్లి మండలం బాలాజీ అనుకోడా గ్రామంలోని రైతు వేదికలో రైతు రుణ మాఫీ సంబరాల్లో సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు,రైతులు అదికారులు పాల్గొన్నారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజిక వర్గం లింబుర్ గ్రామములో రైతు వేదికలో జరిగిన రైతు రుణ మాఫీ, సీఎం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. కొమురం భీం జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు రుణ మాఫీ సంబరాల్లో ఎమ్మెల్సీ దండే విఠల్,రైతులు పాల్గొన్నారు.

# రాజీనామా అడగం... ఎందుకంటే మీరెలాగు పారిపోతారు: హరీశ్‌రావుపై రేవంత్ రెడ్డి

**రూ.1 లక్ష లోపు రుణమాఫీని లాంఛనంగా ప్రారంభించిన సీఎం**

**మీలాంటి బూటకపు మాటలు గాంధీ కుటుంబం ఇవ్వదని వ్యాఖ్య**

**11.50 లక్షల రైతుల ఖాతాల్లో నిధులు జమ**





**హైదరాబాద్ పెన్ పవర్:**'రైతులకు రుణమాఫీ చేశామని, అయినా మేం రాజీనామా చేయమని అడగడం లేదు. ఎందుకంటే మీరు ఎలాగూ పారిపోతారని మాకు తెలుసు' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావును ఉద్దేశించి అన్నారు. రూ.1 లక్ష లోపు రైతు రుణాల మాఫీని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... మీలాంటి బూటకపు మాటలు గాంధీ కుటుంబం ఇవ్వదని... ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నామన్నారు.

**11.50 లక్షల రైతుల ఖాతాల్లోకి నిధులు**

ఈరోజు రుణమాఫీ నిధులను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి నేరుగా నిధులు జమ చేసింది. రూ.1 లక్ష వరకు రుణం ఉన్న వారికి నిధులు జమ చేసింది. రైతు ఖాతాల్లోకి రూ.7 వేల కోట్లు జమ చేసింది. ఈ నెలాఖరు లోపు లక్షన్నర రూపాయల వరకు రుణమాఫీ చేయనుంది. ఆగస్ట్ దాటాకముందే రూ.2 లక్షల వరకు ప్రభుత్వం రుణమాఫీ చేయనుంది.

## రైతు రుణ మాఫీపై గాంధీభవన్ లో సంబరాలు



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతుల 2 లక్షల రూపాయల అప్పుల మాఫీ ప్రక్రియ ప్రారంభంతో సంబరాలు అంబరాన్ని అంటాయి. తొలి విడత కింద లక్ష రూపాయలు మాఫీ కావటంపై రైతులు ఆనందం వ్యక్తం చేస్తుండగా.. కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ గాంధీభవన్ లో కార్యకర్తలు, నేతల సంబరాలు మిన్నంటాయి. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో.. ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రూపాయల రుణమాఫీ చేయటం చరిత్రలో ఎప్పుడూలేదన్నారు నేతలు, కార్యకర్తలు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఫొటోలను ఊరేగించారు. టపాసులు కాల్చి వేడుక చేసుకున్నారు కార్యకర్తలు. ప్రజా పాలన అంటే ఇదే అని.. రైతన్నలకు రుణ మాఫీ పండగ అని.. ఈ దశాబ్దపు అతి పెద్ద వేడుక అంటూ నినాదాలు చేశారు.

## రైతన్నా జాగ్రత్త : రుణమాఫీ టార్గెట్ గా సైబర్ నేరగాళ్లు.. లింక్స్ ఓపెన్ చేయొద్దు



**హైదరాబాద్ పెన్ పవర్:**సైబర్ నేరగాళ్లు ఇప్పుడు తెలంగాణ రైతులను టార్గెట్ చేశారు. రైతుల ఖాతాల్లోకి అక్షరాల 7 వేల కోట్లు.. ప్రతి రైతు కుటుంబం ఖాతాలోకి అక్షరాల లక్ష రూపాయలు పడుతుండటంతో.. సైబర్ నేరగాళ్లు దీన్ని అవకాశంగా తీసుకుంటున్నారు. రైతుల ఖాతాల్లో పడే లక్ష రూపాయలను టార్గెట్ చేస్తున్న సైబర్ క్రిమినల్స్.. బ్యాంక్ పేరుతో మెసేజ్ లు, వాట్సాప్ లో బ్యాంక్ ప్రొఫైల్ పేరుతో లింక్స్ పంపిస్తున్నారు. మీ బ్యాంక్ ఖాతాలో రుణ మాఫీ డబ్బులు పడ్డాయో లేదో చెక్ చేసుకోండి అంటూ %ూాఖ టఱశ్రీవం% పంపిస్తున్నారు. మీ బ్యాంక్ లో రుణ మాఫీ డబ్బులను ఈ కింద లింక్ ఓపెన్ చేసి చెక్ చేసుకోండి అంటూ లింక్స్ పంపిస్తున్నారని.. రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ సెక్యూరిటీ బ్యూరో పిలుపునిచ్చింది.

కొంత మంది సైబర్ నేరగాళ్లు గూగుల్ పే, ఫోన్ పే వంటి యాప్స్ ద్వారా కొంత డబ్బు పంపించి.. మిగతా డబ్బుల కోసం లింక్ ఓపెన్ చేసి చూసుకోవాలని మెసేజ్ లు పంపిస్తున్నారని.. అలాంటి వాటికి కూడా స్పందించొద్దని కోరారు సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు. రైతు రుణ మాఫీ పేరుతో వచ్చే లింక్స్ ను తొందరపడి ఓపెన్ చేయొద్దని.. మీ బ్యాంక్ ఖాతాలో డబ్బులు పడ్డాయో లేదో బ్యాంక్ వాళ్లకు ఫోన్ చేసి వివరాలు కనుక్కోవాలని లేదా బ్యాంక్ దగ్గరకు వెళ్లి విచారణ చేసుకోవాలని సూచిస్తున్నారు.

ఎవరైనా పొరపాటున డబ్బులు పోగొట్టుకుని ఉంటే వెంటనే 1930 నెంబర్ కు కాల్ చేయాలని సూచిస్తున్నారు అధికారులు.

# ముంబై డబ్బావాలాను కాపీ కొట్టిన బ్రిటన్ కంపెనీ.. ఆరేళ్లు పూర్తయ్యాయని ట్వీట్

### ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించేందుకు లండన్ లో 'డబ్బాడ్రాప్'

### ముంబై డబ్బావాలా తరహాలో లంచ్ బాక్స్ సేవలు

### ఎలక్ట్రిక్ సైకిల్ పై బాక్సుల్లో ఆహారం అందజేస్తున్న కంపెనీ

**హైదరాబాద్ పెన్ పవర్:**ముంబై డబ్బావాలాల ఖ్యాతి ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. ఓ మీడియా ఛానల్ రూపొందించిన డాక్యుమెంటరీతో డబ్బావాలాలు విదేశాలకు పరిచయమయ్యారు. ఈ కాన్సెప్ట్ ను కాపీ కొట్టి బ్రిటన్ లో ఓ కంపెనీయే వెలిసింది. గడిచిన ఆరేళ్లుగా లండన్ వాసులకు విజయవంతంగా సేవలందిస్తోంది. కంపెనీ పేరును కూడా డబ్బావాలాను గుర్తుచేసేలా 'డబ్బాడ్రాప్' అంటూ పెట్టడం విశేషం.

తాజా ఆహారాన్ని కస్టమర్లకు చేర్చడంతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణే లక్ష్యంగా డబ్బాడ్రాప్ కంపెనీని స్థాపించారట. కంపెనీ స్థాపించి ఆరేళు పూర్తయిన సందర్భంగా డబ్బాడ్రాప్ కంపెనీ ఇన్ స్టాలో ఓ వీడియో పోస్ట్ చేసింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారిన ఆ వీడియోలో తమ కస్టమర్లకు అందించే సేవల గురించి కంపెనీ చక్కగా చూపించింది.

డబ్బాలో ఆహార పదార్థాలను సర్దడం మొదలుకొని కస్టమర్ వాటిని ఆరగించే వరకూ ఈ షార్ట్ వీడియోలో డబ్బాడ్రాప్ నిర్వాహకులు



చూపించారు. స్టీల్ టిఫిన్ క్యారేజీలో ఓ డబ్బాలో అన్నం, మరో డబ్బాలో పన్నీర్ కర్రీ, మిక్స్ డ్ వెజిటబుల్ కర్రీని సంస్థ సిబ్బంది నీట్ గా ప్యాక్ చేశారు. ఆపై డబ్బాను ఓ రుమాలుతో కడతారు. డబ్బాడ్రాప్ సిబ్బంది వీటిని ఎలక్ట్రిక్ సైకిల్ తో వాటి చిరునామాలకు చేరుస్తారు. ఈ పద్ధతి ద్వారా గడిచిన ఆరేళ్లలో లండన్ లో 3.75 లక్షల ప్లాస్టిక్ కంటెయినర్ల వాడకాన్ని తప్పించినట్లు డబ్బాడ్రాప్ పేర్కొంది. డబ్బాడ్రాప్ కు ఆదరణ రోజురోజుకూ పెరుగుతోందని, ప్రస్తుతం లండన్ కే పరిమితమైన సేవలను త్వరలోనే దేశమంతటా విస్తరిస్తామని కంపెనీ పేర్కొంది.

# 23 నుంచి తెలంగాణ అసెంబ్లీ.. 25న బడ్జెట్

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ అసెంబ్లీ సమావేశాల షెడ్యూల్ రిలీజ్ అయ్యింది. 2024, జూలై 23వ తేదీ నుంచి బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. 24వ తేదీ నుంచి మండలి సమావేశాలు ప్రారంభం అవుతాయి. 25వ తేదీ అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టనుంది ప్రభుత్వం. 10 రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది ప్రభుత్వం.

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు తేదీ ఖరారైంది. ఈనెల 23వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సమావేశాలు 10 రోజుల పాటు కొనసాగనున్నట్లు తెలుస్తోంది. ఈనెల 25 రాష్ట్ర పూర్తి స్థాయి వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టనుంది. . ఈ సమావేశాల సందర్భంగా రైతు భరోసా,రైతు రుణమాఫీ అంశాలపై వాడివేడిగా సమావేశాలు జరిగే అవకాశం కనిపిస్తోంది. అలాగే నూతన ఆర్ఓఆర్ యాక్ట్, తెలంగాణ చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహం మార్పులపై సమావేశంలో చర్చ జరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా, ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలపై కూడా ప్రతిపక్షాలు సమావేశంలో ప్రశ్నించే



అవకాశం కనిపిస్తోంది.గత అసెంబ్లీ సమావేశాలకు ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ డుమ్మా కొట్టారు. కానీ, ఈ సారి సమావేశాలకు తాను హాజరవుతానని ఇటీవలే ప్రకటించడంతో.. రాబోయే సమావేశాలపై ఆసక్తి నెలకొంది. దాదాపు 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మరిన్ని వలసలు జరుగుతాయనే చర్చ జరుగుతున్నది. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో ప్రతిపక్ష బీఆర్ఎస్ ఫిరాయింపుల చట్టంపై చర్చించే అవకాశం ఉన్నది.

కాంగ్రెస్ ప్రభుత్వం ఒక వైపు ఫిరాయింపులను ప్రోత్సహిస్తుంటే మరోవైపు రాహుల్ గాంధీ అదే చట్టాన్ని కీర్తిస్తూ మాట్లాడుతారని, ఫిరాయింపుల చట్టాన్ని బలోపేతం చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిందనే వాదనలను బీఆర్ఎస్ ముందుకు తెచ్చే అవకాశం ఉన్నది. . కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుపైనా ప్రశ్నలు గుప్పించే అవకాశం ఉన్నది.ఇప్పటికే సింహభాగం గ్యారెంటీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసినప్పటికీ ఇంకా గృహలక్ష్మీ కింద మహిళకు రూ. 2,500 అందించేటువంటి కొన్ని గ్యారెంటీలు పెండింగ్‌లోనే ఉన్నాయి.

# అలర్ట్: హైదరాబాద్ లో మళ్లీ వర్షం

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో పలు చోట్ల వర్షం కురుస్తోంది. జూబ్లీహిల్స్, బంజారహిల్స్, యూసఫ్ గూడ్, బోరబండ, పంజాగుట్ట,అమీర్ పేట్, ఎర్రగడ్డ,కూకట్ పల్లి, మియాపూర్, లింగంపల్లి, కొండాపూర్ హైటెక్ సిటీ, గచ్చిబౌలి, ఫిల్మ్‌నగర్, ఖైరతాబాద్, లక్డీకపూల్, దిల్ సుఖ్ నగర్, ఎల్బీనగర్, ఉప్పల్,నాగోల్, సికింద్రాబాద్, అల్వాల్, ,కుత్బుల్లాపూర్, బాల్ నగర్, చింతల్ ఏరియాల్లో వర్షం పడుతోంది. పలు ఏరియాల్లో రోడ్లపై నీళ్లు నిలిచిపోయాయి. ట్రాఫిక్ జామ్ అయ్యింది.



హైదరాబాద్ తో పాటు దాదాపు అన్ని జిల్లాల్లో వానలు కురుస్తున్నాయి. జిల్లాల్లో భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ప్రాజెక్టులకు వరద పోటెత్తుతుంది. ఇవాళ జిల్లాల్లో వర్షాలు దంచికొట్టాయి. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, కరీంనగర్ జిల్లాలో భారీ వానలు కురిశాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారీవర్షాలు కురుస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జోరువానకు వాగులు ఉప్పొంగుతున్నాయి. అశ్వారావుపేట మండలంలో పెద్దవాగు, నారాయణపురం వాగు ఉప్పొంగుతుంది. పెద్దవాగు 15 గేట్లు తెరవడంతో గ్రామాలను వరద ముంచెత్తింది. నారాయణపురం వాగులో చిక్కుకున్న కొందరు పశువుల కాపర్లు... ప్రాణాలు కాపాడుకునేందుకు మధ్యలో చెట్టెక్కారు. ప్రత్యేక హెలీకాప్టర్లను పంపిన అధికారులు.. బాధితులందరినీ క్షేమంగా రెస్క్యూ చేశారు. మరోవైపు దమ్మపేట మండలం జమేదారు బంజర గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. భారీ వర్షాలకు పొలంలో పిడుగుపడి అన్నదమ్ములు చనిపోయారు.

ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో ఏకధాటిగా కురిసిన వర్షానికి రోడ్లు జలమయమయ్యాయి. కుండపోత వర్షానికి జేవీఆర్, కిష్టారం ఓపెన్ కాస్టుల్లోకి వరద నీరు చేరి బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. పెనుబల్లి మండలంలో లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లల్లోకి నీరు చేరి జనం ఇబ్బంది పడ్డారు. కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాల్ పల్లి జిల్లాల్లోనూ వర్షాలు కురిశాయి. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని, సుల్తానాబాద్ మండలాల్లో భారీ వర్షం కురిసింది. మంథని నియోజకవర్గవ్యాప్తంగా 3 గంటల పాటు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. మంథని, ముత్తారం, రామగిరి, కమాన్పూర్ మండలాల్లో భారీ వర్షానికి జనజీవనం స్థంభించింది. లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచి జనం ఇబ్బందిపడ్డారు. రామగిరి మండలంలో ఓసీపీ 2 గనిలో వర్షం నీరు చేరి బొగ్గు ఉత్పత్తికి ఆటంకాలు ఏర్పడ్డాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం , మహాముత్తారం, మహాదేవపూర్ మండలాల్లో భారీ వానలకు చెరువులు,కుంటలు నిండిపోయాయి. ద చంద్రుపల్లి వాగు ఉధృతంగా ప్రవహించడంతో..పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఏపీ నంద్యాల శ్రీశైలం ప్రాజెక్ట్ కు వరద ప్రవాహం కొనసాగుతుంది. జూరాల జలాశయం నుండి 25 వేల 174 క్యూసెక్కుల నీటిని శ్రీశైలం జలాశయానికి వదులుతున్నారు అధికారులు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 806 అడుగులు ఉంది. మరోవైపు శ్రీశైలం కుడి విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. ఎడమ జల విద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి కొనసాగుతుంది.

# హైదరాబాద్‌లో 3 లక్షల 79 వేల వీధి కుక్కలు






**హైదరాబాద్ పెన్ పవర్:** వీధి కుక్కల ఘటనపై హైకోర్టులో విచారణ జరిగింది. కుక్కల దాడులను నివారించడానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది ధర్మాసనం. ఈ సందర్భంగా.. %+ఎవీజ% పరిధిలో 3 లక్షల 79 వేల స్ట్రీట్ డాగ్స్ ఉన్నాయని కోర్టుకు తెలిపారు అడ్వకేట్ జనరల్. డాగ్స్ అటాక్స్ నివారించేందుకు స్టేట్ లెవల్ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్ లోని ఆరు కేంద్రాల్లో డాగ్స్ కు స్టెరిలైజేషన్ చేస్తున్నామన్నారు. ఇక నాగ్ పూర్ తరహాలో డాగ్స్ ను షెల్టర్ హోమ్స్ కి తరలిస్తే సమస్య పరిష్కారం అవుతుందని కోర్టుకు తెలిపారు యానిమల్ వెల్ఫేర్ తరపున న్యాయవాది. ప్రభుత్వం, పిటిషనర్ల వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. నిన్న జవహర్ నగర్ లో కుక్కల దాడిలో ఏడాదిన్నర బాలుడు చనిపోయాడు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంది: వివేక్ వెంకటస్వామి



**హైదరాబాద్ పెన్ పవర్:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుందన్నారు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. రైతు రుణమాఫీతో తెలంగాణ రైతాంగమంతా పండగు చేసుకుంటున్నారని చెప్పారు. వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం రేవంత్ రెడ్డి రైతులకు రుణమాఫీ చేస్తున్నారన్నారు. కేసీఆర్ హయాంలో తెలంగాణ ఆర్థిక పరిస్థితి దిగజారింది.. అయినప్పటికీ రైతుల సంక్షేమం కోసం రేవంత్ రెడ్డి రుణమాఫీ చేస్తూ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నారని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలోనూ రైతులు సంబరాలు చేసుకుంటున్నారని తెలిపారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులను వంచించారని తెలిపారు. కేసీఆర్ రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయకపోవడంతో అప్పుల పాలయ్యారన్నారు. తెలంగాణలో ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్నప్పటికి రైతు సంక్షేమం కోసం రుణమాఫీ చేస్తున్నందుకు సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఖమ్మంలో ఉప్పొంగిన పెద్దవాగు.. చెట్టుపై చిక్కుకున్న పశువుల కాపర్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో ఉద్రిక్తత నెలకొంది. పెద్దవాగు ప్రాజెక్ట్ కి భారీగా వరదనీరు రావడంతో మూడు గేట్లు ఎత్తారు అధికారులు. అయినా వరద ఆగడం లేదు. ఉధృతంగా ప్రవహిస్తున్నాయి వాగులు. దీంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.

ఒక్కసారిగా ప్రాజెక్ట్ గేట్లు ఎత్తడంతో నారాయణపురం గ్రామం సమీపంలోని కట్టమైసమ్మ ఆలయాన్ని వరద ముంచెత్తింది. దీంతో

దాదాపు 30 మంది కూలీలు వాగులో చిక్కుకున్నారు. కొందరు పశువుల కాపరులు చెట్టుపై చిక్కుకున్నారు. ప్రాజెక్ట్ వరద తాకిడికి ఇప్పటికే అనంతరం పరిసర ప్రాంత గ్రామాలు నీట మునిగాయి.

మరో వైపు మంత్రి తుమ్మల, పొంగులేటి ఆదేశాలతో %చీణ=ఖీ% బృందం హెలికాప్టర్ తో రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. వాగులో చిక్కుకున్న 30 మందిని..చెట్టుపై చిక్కుకున్న పశువుల కాపర్లను కాపాడేందుకు చర్యలు చేపట్టారు.